quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 249 | ఆదివారం, జూన్ 02 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## నేడు తెలంగాణ దశాబ్ది
# ఉత్సవాలు



- గవర్నర్‌ను కలిసి ఆహ్వానించిన సిఎం
- ఉదయం గన్‌పార్క్‌లో సిఎం రేవంత్ నివాళి
- పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరణ
- ప్రజలను ఉద్దేశించి ప్రసంగం
- ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు
- జయజయహే తెలంగాణ గీతావిష్కరణ
- కవులు, కళాకారులు, ఉద్యమకారులకు సన్మానం

**హైదరాబాద్, జూన్1 :** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ వేడుకల్లో అందరినీ భాగస్వాములను చేయనుంది. గత పదేండ్లలో లేని విధంగా అందరినీ కలుపుకుని, రాజకీయాలకు అతీతంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఉదయమే గన్‌పార్క్ వద్ద అమరులకు సిఎం రేవంత్ నివాళి అర్పించి, అక్కడి నుంచి పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ ఉత్సవాలకు గవర్నర్ రాధాకృష్ణన్‌ను సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు స్వయంగా ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా రావాలని సోనియాను ఆహ్వానించినా ఆమె రాక అనుమానమని అంటున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జూన్ 2న ఉదయం పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక



ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ సందర్భంగా జయజయహే తెలంగాణ గీతాన్ని సిఎం రేవంత్ జాతికి అంకితం చేయనున్నారు. కళాకారులు, కవులు, ఉద్యమకారులను సన్మానించానున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం 2014 నుంచి 2023 దాకా పదేండ్లలో ఒక్కసారి కూడా ఉద్యమకారులను ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానించలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనాలని ఉద్యమకారులందరికీ ఆహ్వానం పంపించింది. కలెక్టర్ల ద్వారా ఆహ్వానాలు వెళ్లాయి. ఆవిర్భావ వేడుకల్లో ఆదివారం ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల కవాతు ఉంటుంది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్నివాల్, లేజర్ షో లాంటి కార్యక్రమాలతో పాటు ఫుడ్, గేమింగ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు సీఎం రేవంత్, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సోనియా రావడం లేదని తెలుస్తోంది. అంతకంటే ముందే ఈ అంశం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సోనియా ఆహ్వానాన్ని బీజేపీ నేతలు తప్పుబట్టారు. అయితే తెలంగాణ దేవత అయిన సోనియాను ఎందుకు ఆహ్వానించకూడదని ప్రశ్నించారు అధికార పార్టీ నేతలు. చివరికి వ్యక్తిగత కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయ్యింది. జూన్ 2న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెట్టి సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆవిర్భావ వేడుకలకు సోనియాను ఆహ్వానించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన భేటీలో కేబినెట్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఢిల్లికి వెళ్లి ముఖ్య అతిథిగా రావాలంటూ ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి.

## తిరోగమన దిశలో
# కాంగ్రెస్ పాలన

- అభివృద్ధిని పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వం
- సిఎం రేవంత్ రెడ్డికి మాజీ సిఎం కెసిఆర్ బహిరంగ లేఖ



**హైదరాబాద్,జూన్1 :** తెలంగాణ అభివృద్ధి తిరోగమన దిశలో సాగిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే తెలంగాణ దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో పాల్గనరాదని నిర్ణయించినట్లు మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భారాస అధినేత కేసీఆర్ 22 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రావాలని ఆహ్వానం పంపిన నేపథ్యంలో ప్రజల పక్షాన బహిరంగ లేఖ రాస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితం.. అమరుల త్యాగాల పర్యవసానం. కానీ, కాంగ్రెస్ దయాభిక్షగా మీరు చేస్తున్న ప్రచారాన్ని నిరసిస్తున్నాను. 1969 నుంచి ఐదు దశాబ్దాలు, భిన్నదశలలో, భిన్నమార్గాలలో ఉద్యమ ప్రస్థానం సాగింది. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ రక్తసిక్తం చేసిందనేది మీరు దాచేస్తే దాగని సత్యం. 1952 ముల్కీ ఉద్యమంలో సిటీ కాలేజీ విద్యార్థులపై కాల్పులు జరిపి నలుగురు విద్యార్థుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్నది ఆదిగా.. కాంగ్రెస్ క్రూర చరిత్ర కొనసాగింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవం ఒక ఉద్విగ్న, ఉత్తేజకరమైన సందర్భమే. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకుపోతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని భారాస, తెలంగాణ వాదుల అభిప్రాయంగా ఉందని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వేడుకల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని వెల్లడించారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్ పోకడలను నిరసిస్తున్నామని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన
# సార్వత్రిక ఎన్నికలు

- ఏడు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్



**న్యూఢిల్లీ,జూన్1:** లోక్ సభ ఎన్నికల తుది దశ పోలింగ్ ముగిసింది. మొత్తం ఏడు విడతల్లో జరిగిన ఎన్నికలు.. శనివారం జరిగిన ఏడో దశ పోలింగ్‌తో ముగిశాయి. దీంతో అందరి చూపు జూన్ 4న జరగనున్న కౌంటింగ్‌వైపు పడింది. ఏడో దశలో భాగంగా ఏడు రాష్ట్రాల్లోని 57 అసెంబ్లీ స్థానాలకు, ఒడిషాలోని 42 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరిగింది. చండీగఢ్‌తో పాటు పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, హిమాచల్ ప్రదేశ్‌లోని నాలుగు స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 13 స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో 9, బీహార్‌లో 8, ఒడిశాలో 6, జార?ండ్‌లో మూడు స్థానాలకు శనివారం పోలింగ్ ముగిసింది. ఒడిశాలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాలకు, హిమాచల్ ప్రదేశ్‌లోని ఆరు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు ఒకేసారి జరిగాయి. ఈ సాయంత్రం 5 గంటలకు, ఏడు రాష్ట్రాలు, చండీగఢ్‌లో 58.3% ఓటింగ్ నమోదైంది. బీహార్‌లో అత్యల్పంగా 35% కంటే ఎక్కువ ఓటింగ్ నమోదు కాగా, హిమాచల్ ప్రదేశ్‌లో అత్యధికంగా 48.6% నమోదైంది. లోక్ సభ తుది దశ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్ లోని పలుచోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి.

# లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌నకు ఏర్పాట్లు

- కౌంటింగ్ కేంద్రాల దగ్గర సీసీ కెమారాలతో నిఘా
- కౌంటింగ్ కేంద్రాల వరకు నాలుగంచెల భద్రత
- మీడియా సమావేశంలో వివరాలు తెలిపిన వికాస్ రాజ్



**హైదరాబాద్,జూన్1:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌నకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర సీసీ కెమారాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలకు.. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి మే 13న ఎన్నికలు నిర్వహించగా... జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించే ఏజంట్లకు సెల్‌ఫోన్ లకు అనుమతి లేదన్నారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద నాలుగు అంచెల భద్రత ఉంటుందని వికాస్‌రాజ్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌంటింగ్ కేంద్రంలో ఉండే ఏజెంట్లు, సిబ్బంది సెల్‌ఫోన్లు వినియోగించేందుకు అనుమతిలేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లవద్దని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ట భద్రత ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర నాలుగంచల భద్రతతో పాటు 144 సెక్షన్ విధించినట్లు వికాస్‌రాజ్ తెలిపారు. ఉదయం 6 గంటలకు, ఏజెంట్లు ..ఉదయం 7 గంటలకల్లా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. పోస్టల్ ? బ్యాలెట్ ను లెక్కించేందుకు 19 కౌంటింగ్ కేంద్రాలు,276 టేబుల్స్ ఏర్పాటు చేశారు. అలాగే 135 స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం తెలంగాణ వ్యాప్తంగా 34 కేంద్రాల్లో కౌంటింగ్ జరుగుతుంది. మూడు చోట్ల 24 రౌండ్లు ఉన్నాయన్నారు. యాకుత్‌పుర, చొప్పదండి, దేవరకొండలో 24 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవుతుందన్నారు. ఆర్మూర్ , భద్రాచలం, అశ్వారావుపేటలో 13 రౌండ్లు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలలోపు కౌంటింగ్ పూర్తిఅయ్యే అవకాశం ఉందని వికాస్‌రాజ్ తెలిపారు. సర్వీసు ఓటర్ల కోసం కేటాయించిన ఇటిపిబి ఓట్ల లెక్కింపు కూడా, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాల్లోనే నిర్వహిస్తారు.

## లోక్‌సభలో 12 సీట్లు గెలుస్తాం

### సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తి కర వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూన్1:** సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 12సీట్లు గెలుస్తున్నాం...నాలుగు కేంద్ర మంత్రి పదవులు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం లోక్ సభ ఎన్నికల సుదీర్ఘ ప్రక్రియ ముగియడంతో సర్వే సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. తెలంగాణలో కాంగ్రెస్ కు అధిక సీట్లు వస్తాయని తెలుస్తోంది.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు
# దూరంగా సోనియా గాంధీ?



**న్యూఢిల్లీ,జూన్1:** రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా గాంధీ వచ్చే అవకాశం లేనట్లు తెలుస్తోంది. ఆరోగ్య సమ స్యల కారణంగా సోనియా గాంధీ రాలేకపోవచ్చని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. మే 28న ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీని వేడుకలకు రావాలని ఆహ్వానించారు. ఏఐసీసీ సోనియా గాంధీ ఆవిర్భావ వేడుకలకు హాజరవుతారని తెలిపింది. అంతలోనే వేడుకలకు సోనియా రావడం లేదంటూ కాంగ్రెస్ వర్గాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే రాష్ట్ర వేడుకలకు విద్యావేత్తలు, ఉద్యమకారులతో పాటు వివిధ వర్గాల వారికి ఆహ్వానం అందించారు. జూన్ 2న జరిగే ఆవిర్భావ వేడుకలకు ప్రభుత్వం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ నేపథ్యంలోనే చార్మినార్, ట్యాంక్ బండ్, సచివాలయం, అమర జ్యోతి స్థూపం, గోల్కొండ తో పాటు వివిధ పర్యాటక ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.



## బిఆర్ఎస్
# క్యాండిల్ ర్యాలీ

- గన్‌పార్క్ వద్ద ప్రారంభించిన కెసిఆర్

**హైదరాబాద్,జూన్1:** బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు. గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ కొనసాగనుంది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, జంట నగరాల పార్టీ శ్రేణులతో భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని హాజరయ్యారు. ఇదిలావుంటే అంతకుముందు కేసీఆర్ ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారు. శనివారం సాయంత్రం లక్డీకపూల్ వద్ద భారీగా ట్రాఫిక్ స్తంభించింది. గన్‌పార్క్ దగ్గర తన కోసం వేచి చూస్తున్న పార్టీ నేతల వద్దకు బంజారాహిల్స్ నందీనగర్ నుంచి బయల్దేరి వెళ్లగా లక్డీకపూల్ ట్రాఫిక్‌లో ఆయన చిక్కుకున్నారు. దాదాపు అరగంటకుపైగా ఆయన ట్రాఫిక్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ దశాబ్ది ఉత్సావ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి బీఆర్ఎస్ సిద్ధమైంది. 10 ఏళ్లుగా అధికార పార్టీ హోదాలో వేడుకలు నిర్వహించగా.. రాష్ట్రావిర్భావం తరువాత తొలిసారి ప్రతిపక్ష హోదాలో కార్యక్రమం జరుపుతోంది.

# బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి - రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి
- నోడల్ అధికారి డాక్టర్ ప్రభు దయాల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 1(క్విక్ టుడే)** : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని అదేవిధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నోడల్ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోగల పాఠశాలల హెచ్ఎంలతో శనివారం విద్యార్థుల నమోదుకై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ మాట్లాడుతూ ఈనెల 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించడంతోపాటుగా తదుపరి ప్రభుత్వం సూచించిన మేర రోజువారీ విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. పాఠశాల ఆవాస ప్రాంతంలో గల బడి ఈడు గల పిల్లలంతా పాఠశాలల్లో చేర్పిస్తూ గ్రామ విద్యా రిజిస్టర్ ను నవీనీకరణించాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను, పెద్దలను స్వయం సహాయక బృందాలను భాగస్వామ్యులను చేస్తూ విద్యా హక్కు చట్టం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలైన ఏకరూప దుస్తులు పుస్తకాలు మధ్యాహ్న భోజనం గూర్చి వివరిస్తూ అవగాహన కల్పించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో సివిల్ పనులను త్వరితంగా నాణ్యమైన రీతుల్లో పూర్తి చేయాలన్నారు. చదువు పట్ల అందరూ శ్రద్ధ చూపేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి

- కార్పొరేట్లకు ఊడిగం చేయడం దారుణం
- ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్లు ప్రశ్నార్థకమే
- పర్సా సత్యనారాయణ శతజయంతి స్మారక ఉపన్యాసంలో సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం.సాయిబాబు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 1(క్విక్ టుడే):** ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని సిఐటియు అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్లో రెండవ రోజు శనివారం నిర్వహించిన సత్యనారాయణ శతజయంతి స్మారకోపన్యాసంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు అంటే కేవలం కార్మికులకు సంబంధించినవి మాత్రమే కాదని అవి ప్రజలందరి సంపదని అన్నారు. . ప్రభుత్వ రంగ సంస్థలు అంటే ప్రజల ఆస్తి అని పాలక ప్రభుత్వాలు ఆస్తిని అమ్మ చూస్తుంటే జాతి సంపద రక్షణకై ప్రజలు తిరగబడాల్సిన అవసరం ఉందని పబ్లిక్ సెక్టార్ ను కాపాడుకోవడానికి మరో స్వతంత్ర పోరాటానికి ప్రజలు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య మచ్చా వెంకటేశ్వర్లు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు మంద నరసింహారావు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మాచారి ఏజే.రమేష్ జిలకర పద్మ డి.వీరన్న ఎస్ఏ నబి పిట్టల అర్జున్ గద్దల శ్రీను వెంకటమ్మ ధనలక్ష్మి సత్య దొడ్డ రవి సూరం ఐలయ్య సీనియర్ నాయకులు ఎంవి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ బలరామ్ కు పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

సింగరేణి సంస్థ అత్యుత్తమ పనితీరుకు కూడా అవార్డు బహూకరణ
- ముస్సోరిలో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 1(క్విక్ టుడే):** సింగరేణి సంస్థ చైర్మన్ ఎండి ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి ట్రిపుల్ ఐఇ(ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెన్స్ అవార్డు 2024ను ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తరపున డైరెక్టర్ (ఆపరేషన్స్ పర్సనల్ ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు. ఇందుకు సంబంధించిన ప్రకటనను శనివారం విడుదల చేయడం జరిగింది. ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిని బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతేకాదు 35,700 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వారు ఆయనకు వ్యక్తిగతంగా "పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు - 2024ను" బహుకరించడం జరిగింది. అలాగే కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్సలెంట్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. సింగరేణి సంస్థలోని ఉద్యోగులు అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందుతాయని ఈ స్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సి అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్(ఎం ఎస్) టి.సురేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ఎన్ భాస్కర డీజీఎం(ఐఈ) సిహెచ్ సీతారాంబాబు ట్రిపుల్ ఐఈ గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

## దుబ్బాకలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**దుబ్బాక, జూన్ 1,** : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దుబ్బాక పట్టణంతో పాటు, పలు గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాల్లో శనివారం శ్రీ హనుమాన్ జన్మదినోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలోని వైశాఖ పూజలో భాగంగా గణపతి పూజ, అగ్ని హెూమం, ఆంజనేయం స్వామివారికి అభిషేకం, వడ మాల, ఆకు పూజ, సాయంత్రం సిందూర అర్చన ఆలయ పూజారులు వేలేటి రామకృష్ణ శర్మ, ప్రసాద్ శర్మ లు అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని కోరమసం వీరాంజనేయ స్వామి ఆలయంలో పంచామృత అభిషేకం, సింధూర పూజ, వివిధ ఫలాలతో అలంకరణ, పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో దుబ్బాక ఎస్సై వి. గంగరాజు తో పాటు సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
















## అమరుల యాదిలో
# తెలంగాణ

**- స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులందరికి ఘన నివాళులు**
**- పీర్జాదిగూడ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది వేడుకలు**





**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలన్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ సూచనలతో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నగర పరిధిలోని అమర వీరుల స్తూపం వద్ద స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాలి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేసింది. కోట్లాది మందిని ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా సాగింది. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో అన్ని వర్గాలవారు పాల్గొన్నారన్నారు. ఎంతోమంది ఈ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని, తెలంగాణ ఉద్యమ అమరవీరులందరికీ, వారి అంకిత భావానికి హృదయపూర్వకంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మధుసూదన్ రెడ్డి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా,యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు,వెంకన్న,యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి,శంకర్ రావు, నాయకులు జోగి రెడ్డి, మల్లం వెంకట్ గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా అంబర్
# ప్యాకెట్లు పట్టివేత



**- రూ. 9 వేల విలువ గల గుట్కా, సిగరెట్లు లభ్యం**
**- చాకచక్యంగా పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్, హుస్నాబాద్ పోలీసులు**
**- నిందితునిపై కేసు నమోదు చేసిన హుస్నాబాద్ ఎస్ఐ మహేశ్**

**హుస్నాబాద్, జూన్ 1**
నిషేధిత గుట్కా, అంబర్, బ్లు బుల్, ఏడీ, బ్లాక్ సిగరెట్ ప్యాకెట్లను సిద్దిపేట టాస్క్ ఫోర్స్, హుస్నాబాద్ పోలీసులు పట్టుకున్నారు. శనివారం వారు తెలిపిన వివరాల ప్రకారం.... హుస్నాబాద్ పట్టణానికి చెందిన గౌరిశెట్టి రవీందర్ మహేశ్వర హోలీ సెల్ కిరాణా షాప్ లో ప్రభుత్వం నిషేదించిన గుట్కాలు అమ్ముతున్నాడు. నమ్మదగిన సమాచారం ప్రకారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ ఎస్ఐ తో కలిసి కిరాణా షాపు లో తనిఖీ లు నిర్వహించారు. తనిఖీలో రూ. 9వేల విలువ చేసే గుట్కాలు, అంబర్, బ్లుబుల్, బ్లాక్ సిగరెట్లు లభించాయన్నారు. హుస్నాబాద్ ఎస్ఐ మహేశ్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. అనంతరం టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను అమ్మినట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఫోన్ టాపింగ్ తెలంగాణకు మచ్చ లాంటిది

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**



**హుస్నాబాద్ జూన్ 1:** ఫోన్ టాపింగ్ తెలంగాణకు మచ్చ లాంటిదని, తెలంగాణ రాష్ట్రంలో అవినీతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్లెం వెయ్యాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. ఫోన్ టాపింగ్ తో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు సంపాదించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో ప్రజా దర్బార్ నిర్వహించి, ఉద్యమ నినాదాలను అమలు చేయాలని కోరారు. ఇందులో సిపిఐ నాయకులు గడిపే మల్లేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న
# అనుగ్రహించేలా...

**- ముగిసిన అఖండ హనుమాన్ చాలీసా సప్తాహం**
**- వారం పాటు నిర్విరామంగా కొనసాగిన హనుమాన్ చాలీసా పారాయణం**
**- భక్తులతో కిటకిటలాడిన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం**
**- భక్తులకు అన్నదాన కార్యక్రమం**

**సిద్దిపేట :**





సిద్దిపేట గణేశ్ నగర్ లోని శ్రీ ప్రసన్నంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ నిర్వహణ లో భాగంగా అర్చకులు చిలకమర్రి వెంకట రమణ చార్యులు ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అత్యంత వైభవంగా సాగింది. విశ్వ శాంతి కొరకు, లోక కల్యాణర్థం జరిగిన అఖండ హనుమాన్ చాలీసా సప్తాహం శనివారం హనుమాన్ జయంతితో ముగిసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆంజనేయ స్వామి అనుగ్రహించేలా చాలీసా పారాయణంతో ఆలయమంతా భక్తుల భక్తి భావం తో ఉప్పొంగింది. సప్తాహం సమాప్తం అవుతుందని ఉద్వేగంతో భక్తులు స్వామి ని పర్వశింపజేశారు.


**ఆలయంలో ప్రత్యేక పూజలు...**
హనుమాన్ జయంతి సందర్భంగా సిద్దిపేట గణేశ్ నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం లో ఘనంగా వేడుకలు జరిగాయి. ఉదయం 5 గంటలకు స్వామి వారికి అభిషేకం, అర్చన ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా హవనం పూర్ణాహుతి జరిగాయని అర్చకులు రమణ చార్యులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## పినపాకలో
# వరుస దొంగతనాలు

**ట్రాన్స్‌ఫార్మర్లు పగులగొట్టి కాపర్ చోరీలు - లబోదిబో మంటున్న రైతన్నలు**





**పినపాక జూన్ 1, క్విక్ టు డే న్యూస్ :** రైతులు తమ తమ భూములను దూకి దున్ని వర్షాకాలంలో విత్తనాలు వేసుకొని పంటలు పండించుకునే సమయం ఆసన్నమవుతున్న తరుణంలో పొలాలలో ఉన్నటువంటి ట్రాన్ఫుర్లను పగలగొట్టి అందులోని కాపర్ ను దొంగిలించబోతున్న దొంగల ఆచూకీ ఇంత వరకు ఎవరు కనుగొనలేకపోవడం రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే వర్షాకాలంలో బావులు కుంటలు చెరువులు నీటితో కళకళలాడే సమయంలో పొలాలలోకి నీరు వదిలి పంటలు పండించుకునే సమయంలో బావుల దగ్గర ఉన్నటువంటి ట్రాన్ఫుర్లను దొంగలు పగలగొట్టి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరి దొంగలు ఎక్కడి నుంచి వస్తున్నారు, కేవలం బావల దగ్గర ఉన్నటువంటి ట్రాన్ఫార్మర్లనే టార్గెట్ చేస్తున్నారంటే ఇది స్థానికేతర్లే కొంతమంది దొంగలు ముసుగులో దొంగతనాలకు పాల్పడుతున్నారని అనుమానం అక్కడి రైతులు వ్యక్తం చేస్తున్నారు. దొంగిలించిన సొత్తును ఇనుపకోట్లలో అమ్మకం చేస్తున్నారని తెలుస్తోంది, ఒక విధంగా పక్కపక్క మండలాలలో ఉన్నటువంటి ఇనుప కొట్లలో కూడా వెంటనే తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఇలాగే కొనసాగితే రైతులు వరి పంటలను పండించుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నారు.

పక్క మండలం మణుగూరులో చిన్నాచితకా దొంగతనాలను అట్టే పట్టేసుకుని బాధితులకు న్యాయం చేయకురుస్తున్న పోలీస్ సిబ్బందిని ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు అన్న సంగతి ప్రజలకు తెలిసిందే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకొని ట్రాన్ఫారం దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని రైతులు ప్రజలు కోరుకుంటున్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గన్ పార్క్ అమరవీరుల స్థూపం ముందు నివాళ్ళు అర్పించిన వరంగల్ నగర కార్పొరేటర్స్





**వరంగల్ అర్బన్ న్యూస్**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన కాండిల్ ర్యాలీ పాల్గొన్న సందర్భంగా వరంగల్ నగర కార్పొరేటర్స్ అందరు గన్ పార్క్ దగ్గర అమరవీరుల స్తూపానికి నివాళ్ళు అర్పించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మాసూద్, కార్పొరేటర్స్ దిడ్డి కుమారస్వామి,మరుపల్లి రవి,పల్లం పద్మ రవి, సిద్ధం రాజు, బోగి సువర్ణ సురేష్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు టి. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ హనుమద్ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట జూన్ 1 :** అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట మండల కేంద్రంలోని జీసీసి ఆవరణ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ విజయ మహా గణపతి,శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి దేవాలయ మందిరాలలో నేడు హనుమద్ జయంతిను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,అబ్దుల్ జిన్నా,మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు,నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను,బండ్ల లక్ష్మయ్య,యువ నాయకులు పిట్టల లాలు,పానుగంటి గణేష్,భూక్యా రాజు,చిన్ని,తదితరులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గలో హనుమాన్ జయంతి వేడుకలు



**1,జూన్ 2024. వరంగల్ న్యూస్:**
గ్రేటర్ వరంగల్ కాశీబుగ్గ ప్రాంతంలోని వివేకనంద కాలనీ తోరణం(అర్చి)నెంబర్ 2లో హనుమాన్ జయంతి సందర్భంగా 19 డివిజన్ కార్పొరేటర్ ఓన్లీ స్వర్ణలత భాస్కర్, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్, ఆధ్వర్యంలో కాశిబుగ్గ మెయిన్ రోడ్ కోతి విగ్రహం వద్ద ఘనంగా అభిషేకం నిర్వహించి, అన్నదానము చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1500 మంది పాల్గొ న్నారు. హనుమాన్ జయంతి వేడుకలు ఉత్సాహంగా విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో ధూపం సంపత్, గుల్లపల్లి రాజకుమార్, చిలువేరు శ్రీనివాస్,కొరవి పరమేష్, కత్తెర శాల భరత్, క్యాతం రంజిత్,వేముల నాగరాజు,బొప్పరాతి నగేష్, వంగరి రాంప్రసాద్, బాలమోహన్ రాజ్, చిలువేరు పవన్, బానోతు కిరణ్ నాయక్,గణిపాక సుధాకర్, చిలువేరు రాజు,గుజ్జుల రాకేష్ రెడ్డి,పత్రి సుభాష్, గుండ రవికుమార్, చిలువేరు థామస్, నాశనం హరీష్, పెండ్యాల సోను, జక్కి యుగేందర్, కేతన్ రవీందర్, తొగరువినయ్,చెన్నూరి కిషోర్, చిలువేరు సన్నీ, కలివేలు శేషు, కుసుమ సారంగపాణి, తోట బాలరాజు, దేవర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**జూన్ 1 వరంగల్ సిటీ** స్థానిక 33.వ డివిజన్ నందు గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు మరియు హనుమాన్ మాలదారులు వందలాదిగా భక్తులు పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది

## మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**అన్నపురెడ్డిపల్లి మండలకాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ సుభాని**



**అన్నపురెడ్డిపల్లి జూన్ 1 //** అన్నపురెడ్డిపల్లి మండల ప్రజలకు నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన మండల మైనారిటీ నాయకుడు షేక్ సుభాని అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా (1969 నుండి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010 లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది. ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30 న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3 న కేంద్ర మంత్రి మండలి ఆమోదం లభించగా 2014, ఫిబ్రవరి 18 న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన ను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, లేదా తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది అని వారు అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడు తుందని మైనార్టీలకు కూడా మంచి పథకాలు ప్రవేశ పెట్టబోతుందన్నారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లిం మైనార్టీల సమస్యల కొరకు తన వంతు తాను కృషిచేసి అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కేసులు ఉన్నవారు లోక్ అదాలత్ నుసద్వినియోగం చేసుకోండి

**అర్బన్ న్యూస్ వరంగల్ జూన్ 01** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు తెలియ జేయునది ఏమనగా, మీరు గాని లేక మీకు తెలిసిన వారు డ్రంకెన్ డ్రైవ్ లో గాని, డ్రైవింగ్ లైసెన్స్ కేసు గాని, మరియు మైనర్ డ్రైవింగ్ కేస్ లలో మీ యొక్క వాహనం సీజ్ చేయబడితే తేదీ.03-06-2024 సోమవారం నుండి 08-06-2024 శనివారం రోజు వరకు వరంగల్ 2%అం% క్లాస్ కోర్టులో "లోక్ అదాలత్" ఉంది కావున..... మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే, మీరు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడును..1) డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు, వారి ఆధార్ కార్డ్ జిరాక్స్, వెహికల్ డాకుమెంట్స్.2) డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు, ఆధార్ కార్డ్ మరియు మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకుని రావాలి.3) మైనర్ డ్రైవింగ్ కేసుల కు సంబంధించిన కేసులు ఉన్నవారు ,బర్త్ సర్టిఫికెట్, లేక %బాజ% మెమో మొదలైనవి తీసుకుని రావాలి.ఈ "లోక్ దాలత్" లో తక్కువ జరిమానా తో క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ ఏ శ్రీధర్ వరంగల్ తెలియజేస్తున్నారు. వివరాలకు ఈ నెంబరు సంప్రదించగలరు

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యా పెంచాలి

**అన్నపురెడ్డిపల్లి మండల ఎంపీడీవో మహాలక్ష్మి**







**అన్నపురెడ్డిపల్లి జూన్ 1 //** అన్నపురెడ్డిపల్లి మం డలం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల ఉపా ధ్యాయులకు బడి బాట కార్య క్రమం పై మండల విద్యాశాఖ లైన్ డిపార్ట్మెంట్ నోడల్ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ఆధ్వ ర్యంలో ప్రధాన ఉపాధ్యా యులకు సమావేశం నిర్వహిం చారు. మండల ఎంపీడీవో మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహిం చటం జరిగింది. మండల విద్య శాఖ నోడల్ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, 03.06.2024 నుండి 19.06.2024 తేదీల వరకు మండల వ్యాప్తంగా అన్ని ఆవాస ప్రాంతాలలో బడి బాట కార్యక్రమం నిర్వహించాలి అన్నారు. 5 సుంవత్స రాలు నిండిన పిల్లను గుర్తించి, సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయ్యించాలని, బడి బయట పిల్లను వారి వయస్స కు తగిన తరగతులలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు.ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు, ఏర రూప దుస్తులు, మౌలిక వసతులు, డిజిటల్ విద్యయ, ఉపకార వేతనాలు, ట్రాన్స్పోర్ట్ అల్లోవేషన్స్, మధ్యాహ్న భోజనం గుర్నించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు లతో, మహిళా సమాఖ్యల సహకారంతో అధిక సుంఖ్య లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో లో అంగన్వాడి సూపర్ వైజర్ అరుణ, మండల మహిళా సమాఖ్య అధ్య క్షురాలు, మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కవిత, సిపి ఆర్ ఎస్ మండల వనరుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రూపాయి పంచాయతీ ప్రాణంతీసింది

**జూన్ 01 వరంగల్ :** వరంగల్ లో దారుణం జరిగింది. ఒక్క రూపాయి విషయంలో ఇద్దరు వ్యక్తుల మధ్య చెలరేగిన చిల్లర ఘర్షణ, ఓ వ్యక్తి నిండు ప్రాణాలను బలి తీసుకుంది.




క్షణికావేశంలో మాటామాట పెరిగి తోపులాటకు దారి తీసింది. దీంతో ఓ వ్యక్తి కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఈ విషాద సంఘటన వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో జరిగింది.. ప్రేమ్ సాగర్ అనే వ్యక్తి ఆటో నడుపుకుంటున్నాడు. శుక్రవారం రాత్రి గాంధీనగర్‌లోని ఓ బిర్యానీ పాయింట్ వద్దకు బిర్యాని కోసం వచ్చాడు. అదే సమయంలో అరవింద్ అనే యువకుడు కూడా బిర్యాని కోసం అక్కడకు వచ్చాడు. ఆటో డ్రైవర్ ప్రేమ్ సాగర్ 59 రూపాయల బిర్యానికి, 60 రూపాయలు ఫోన్ పే కొట్టాడు. ఈ క్రమంలో ఒక్క రూపాయి ఎక్కువ కొట్టావ్ అంటూ అరవింద్ ఆటో డ్రైవర్‌ను ఎగతాళి చేశాడు.ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాట పెరిగి వాగ్వివాదానికి దారి తీసింది. క్షణికావేశంలో ఇద్దరు పిడుగులు గుద్దుకున్నారు..తోపులాటలో అరవింద్ ఆటో డ్రైవర్ ప్రేమ్ సాగర్ బలంగా నెట్టేయడంతో కిందపడి పక్కనే ఉన్న రాయికి అతని తల తాకి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతన్ని గమనించి ఆసుపత్రికి తరలించినా ఫలితం దక్కలేదు. చిన్న మెదడు చిట్లి ప్రేమ్ సాగర్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆటో డ్రైవర్ డెడ్ బాడీని ఎంజీఎం మార్చురీకి తరలించారు.

**ఒక్క రూపాయి ఇంతటి వివాదానికి కారణమైంది.:** క్షణికావేశం నిండు ప్రాణాలు బలి తీసుకుంది. అహంకారంతో ఆటోడ్రైవర్ ప్రాణాలు మింగేసిన యువకుడు అరవింద్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### శ్రీ స్వయంభు సంజీవిని ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమంతునికి 18 రకాల అభిషేకాలు దేవస్థాన చైర్మన్ కొండ్రు హనుమంతు ఆధ్వర్యంలో



**హైదరాబాద్** ఉప్పల్ గణేష్ నగర్ న్యూస్ తెల్లవారుజామున 4 గంటలకు గణపతి పూజ ప్రారంభించి ఆ తర్వాత శ్రీ స్వయంభు సంజీవని ఆంజనేయ స్వామికి వేద మంత్రాలతో పూజా కార్యక్రమంలో 18 రకాల అభిషేకాలను ఆంజనేయ స్వామికి చేసినారు చందన అభిషేకం తమలపాకు దండలు అరటిపండ్ల దండలు పూలమాలతో ఆంజనేయ స్వామికి సమర్పించి దూపద దీప నైవేద్యాలు సమర్పించినారు తర్వాత స్థానిక హనుమాన్ భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు మరియు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు ఆలయ చైర్మన్ కొండ్రు హనుమంతు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి నాడు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా పూజలు నిర్వహిస్తామని అన్నారు ఆలయ ప్రధాన అర్చకుడు కన్నయ్యపంతులు గుడికి భక్తులందరికీ గోత్ర నామాలు చెప్పి తీర్థప్రసాదాలు అందజేసినారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురవి సత్యపాల్. జనరల్ సెక్రెటరీ పుట్లూరి రమేష్.ఆలయ ధర్మకర్తలు అన్నపురెడ్డి పుల్లారెడ్డి. కూరెళ్ళ చొక్కా చారి చిందం గణేష్. దోగిపర్తి శేఖర్. పొట్లూరి వెంకటేష్.పాశం హేమలత. చెనగోని ప్రేమ్ కుమార్ గౌడ్. ఆయిలీ శ్రీనివాస్ గౌడ్. కేశవాయన ప్రణయ్ మాధవ్.బొగ్గరావు నగేష్ కుమార్. బురుగు రంగారెడ్డి. మడిపడిగే బాలయ్య. తో పాటు భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జూన్ 1 స్టేషన్ఘన్పూర్** నియోజకవర్గం ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామ పార్టీ అధ్యక్షులు పన్నీరు సారయ్య అనారోగ్యంతో మరణిస్తే వారి భౌతిక యానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి వెంట ప్రజా ప్రతినిధులు తాటికాయల గ్రామం మాజీ సర్పంచ్ పెసర రమేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

### జూలూరుపాడు మండలంలో

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**జూలూరుపాడు జూన్,01:** జూలూరుపాడు మండలంలో ని రామాలయాల్లో, మరియు ఆంజనేయ స్వామి ఆలయాల్లో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు. స్వామివారికి మంగళ వాయిద్యాలతో సుప్రభాత సేవ,పంచామృత అభిషేకము, హనుమద్ హెూమములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆంజనేయ జెండాలతో శోభాయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో కులమత బేధాలు లేకుండా మతాలకతీతంగా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





## లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి





**మేడ్చల్**

లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మేడ్చల్ మండలంలోని రావల్ కోల్ గ్రామంలో ఓ నిండు ప్రాణం బలైంది. శనివారం ఉదయం ఒక లారీ వెనకాల నిద్రిస్తున్న వెంకటేష్ తలపై నుండి లారీ వెళ్లగా అతడు అక్కడికక్కడే మృతిచెం దాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలి లా ఉన్నాయి ములుగు జిల్లా కి చెం దిన వెంకటేష్ మేడ్చల్ పట్టణంలోని రాయల్ సిలికాన్ క్వారీ వద్ద లారీ వెనక నిద్రలో ఉండగా అది గమని ంచని లారీ డ్రైవర్ బండి రివర్స్ చేసే క్రమంలో వెంకటేష్ పై నుండి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని కేసు నమో దు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పోటీ పరీక్షల ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య





**మేడ్చల్** గ్రూప్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని ఒత్తిడికి గురై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం నల్గొండ జిల్లా నకరికల్ గ్రామానికి చెందిన సంగీత మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో తన తమ్ముడితో నివాసం ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. శనివారం ఉదయం తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. చదువులోఒత్తిడితోనే ఆత్మహత్య చేస్తుందని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు

## కాళ్ళ కల్ ఎం.పి.ఎల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి



**మనోహరాబాద్**

మండలంలోని కళ్ళకల్ గ్రామ శివారులో గల ఎం.పి.ఎల్ స్టీల్ పరిశ్రమలో ఒడిస్సా రాష్ట్రం నింపాద గ్రామానికి చెందిన అజయ్ కుమార్ రౌత్(46) గత ఐదు సంవత్సరాలుగా ఎంపీలు స్టీల్ పరిశ్రమలో పైపులను లోడ్ చేసే పనులను చేస్తున్నాడు. కాగా శనివారం ఉదయం సమయంలో డీసీఎం వ్యాన్ లో పైపులను లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు పైపులు కింద పడిపోయాడు. గాయాల పాలైన కార్మికుడు అజయ్ కుమార్ రౌత్ ను చికిత్స కై మేడ్చల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందడంతో మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడంతో ఫిర్యాదు రాలేదని ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## కొల్చరం మండల వ్యాప్తంగా ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



**కొల్చారం**

మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రంగంపేట గ్రామంలో హనుమాన్ ఆలయాన్ని విద్యుత్



దీపాలు పచ్చని తోరణాలు పూలతో అందంగా ముస్తాబు చేశారు ఆలయంలో ఉదయం నుండి స్వామి వారి విగ్రహానికి చంద్రోత్సవం, అభిషేకం ,ప్రత్యేక పూజ కార్యక్రమాలు వేదమంత్రాలతో జరిపారు .ఈ కార్యక్రమానికి రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి హాజరై స్వామివారికి హారతి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం స్వామివారిని పల్లకి సేవలో ఊరేగించారు .దారి పొడవున శ్రీరామ రామ జై హనుమాన్ నామస్మరణలతో గ్రామం మారుమోగిపోయింది అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొద్దుల రమేష్ బాబు ,ముప్పిడి కృష్ణ ,కామెని ప్రభాకర్, శ్రీనివాస్ ,బొజ్జ కృష్ణమోహన్ ,హరి మేస్త్రి, నీలకంఠ రమేష్, కుమార్, సంతోష్ ,భక్త బృందం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గీతమ్ డిజిటల్ పరీక్షల అమలుపై కార్యశాల





**పటాన్ చేరు :**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లో జూన్ 1, 2024 డిజిటల్ హాజరు విధానం, డిజిటల్ పరీక్షల అమలుపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. పరీక్షల ప్రక్రియలో పాత పద్ధతులను ఆధునీకరించడం, మానవ ప్రమేయాన్ని తగ్గించడం, విద్యార్థుల దుష్ప్రవర్తనను అరికట్టడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. ఈ కార్యశాలకు ముఖ్య అతిథిగా బెంగళూరు అదనపు ఉపకులపతి, క్యాట్స్ ఇన్చార్జి ప్రొఫెసర్ కె.ఎన్.ఎస్.ఆచార్య హాజరయ్యారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధిపతులు, హ్యూమానిటీస్, బీ-స్కూల్ డైరెక్టర్లు, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్, క్యాట్స్ బృందం, ఆతిథ్య విభాగం, పరీక్షల విభాగం, మానవ వనరుల విభాగాల ప్రతినిధులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గీతం పరీక్షా ప్రక్రియ సంస్కరణలు, సామర్థ్యం, పారదర్శకతను పెంపొందించడానికి డిజిటల్ సాంకేతికతలను స్వీకరించడంపై వారు దృష్టిసారించారు. పరీక్షా ప్రక్రియ విధాన్నంతా పునర్ మూల్యాంకనం చేయడం, బయోమెట్రిక్ ద్వారా ప్రవేశం, క్యూఆర్ కోడ్ ప్రామాణీకరణ వంటి డిజిటల్ సాంకేతికతలను పరిచయం చేయడం, మానవ ప్రమేయాన్ని తగ్గించడం వంటివి వాటి సాధ్యాసాధ్యాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. డిజిటల్ కెమెరా పర్యవేక్షణలో తరగతి గదులు, లైవ్ వీడియో ఫీడ్ ట్రాకింగ్, మొబైల్ యాప్ ఆధారిత మద్దతు వంటి ప్రతిపాదిత డిజిటల్ సాంకేతికతలను అమలు చేయవలసి ఉంటుందనే అభిప్రాయానికి వచ్చారు. ఈ సాంకేతికతలను వినియోగించి పరీక్షల నిర్వహణ కోసం తరగతి గదుల కేటాయింపులను ఆటోమేట్ చేయడం, ఇన్విజిలేషన్ ప్రక్రియలను ట్రాక్చేయడం, జవాబుపత్రాలను సురక్షిత నిల్వ చేయడం వంటివి లక్ష్యంగా పెట్టుకున్నారు. అధ్యాపకులు విధులను ఆధునిక సాంకేతికత సాయంతో పర్యవేక్షించడం, హాజరును సులువుగా తీసుకోవ డంతో పాటు పరీక్షల సమయంలో దుర్వినియోగాలను నివారించడానికి డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తారు. ఈ సందర్భంగా సద్యులు లేవనెత్తిన సందేహాలకు ప్రొఫెసర్ కె.ఎన్.ఎస్. ఆచార్య తగిన జవాబులిచ్చి సమాధానపరిచారు. కార్యశాల చెర్పర్సన్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య పర్యవేక్షణలో, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి సారథ్యంలో, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) జి.గోపాలకృష్ణ సమన్వయంతో ఈ వర్క్షాప్ విజయవంతంగా ముగిసింది. డిజిటల్ టెక్నాలజీలను స్వీకరించడం ద్వారా పరీక్షా ప్రక్రియను మెరుగుపరచడానికి గీతం కట్టుబడి ఉందని ఈ కార్యశాల నిర్వహణ ద్వారా చాటిచెప్పారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**కొడిపల్లి :**

కౌడిపల్లి మండల పరిధిలోని కన్నారం ధర్మసాగర్ గేటు తదితర గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం రోజున ఘనంగా జరుపుకున్నారు పురోహితులు సుమన్ శర్మ ఆధ్వర్యంలో వీరాంజనేయ స్వామి విగ్రహాలకు చందన అలంకరణ చేశారు ధర్మసాగర్ గేటు హనుమాన్ మందిరం వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో ధర్మసాగర్ మాజీ సర్పంచ్ పుండరీకంగా గౌడ్ గ్రామ పెద్దలు రాజు,జీవన్ గౌడ్ రామ్, లక్ష్మణ్,ప్రదీప్ గౌడ్, రాయగిరి గౌడ్, స్వామి నాయి, నర్సింలు గౌడ్, అనిల్ నాయి ,మల్లేశం, శ్రీకాంత్ గౌడ్, యాదవ్ రెడ్డి, వీరేశం, నర్సా గౌడ్, కిష్టయ్య గ్రామ చిన్నలు పెద్దలు ఉన్నారు

## శ్రీశైల మల్లన్న దర్శనం చేసుకొన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం





**కూకట్ పల్లి**

శ్రీ శ్రీశైల భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వారిని శనివారం రోజు ఉదయం అభిషేక దర్శనం చేసుకున్న కూకట్ పల్లి బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు కాట్పొరేటర్ జూపల్లి న త్య నా రా య ం ణ , నాయినేని తులసీరావు , సీనియర్ పాత్రికేయులు మామిడాల రవీందర్రెడ్డి, రజాక్ తదితరులు దర్శనం చేసుకున్నారు శ్రీశైలం లోని టీజీ లక్ష్మి వెంకటేష్ అన్నసత్రం కార్యవర్గ ప్రతినిధులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు కి సన్మానం చేసారు.

## శ్రీ హనుమాన్ జయంతి మహోత్సవం



**కరీంనగర్ :** పట్టణంలోని ఆదర్శనగర్ శివాలయం శ్రీ రాజరాజేశ్వర శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో శ్రీ హనుమాన్ జయంతి మహోత్సవం ఆలయ కమిటీ గౌరవ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ , వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక లిపూజలు పూజారి విశ్వపతి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది మహాభిషేకం కార్యక్రమం అనంతరం మామిడిపండ్ల అభిషేకం కార్యక్రమం నిర్వహించడం అయింది .ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. .ఇట్టి కార్యక్రమంలో లిఆలయ కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య కార్యదర్శులు భూమిరెడ్డి ఓం మల్లయ్య రమణ మనోహర్ మహిళా కమిటీ సభ్యులుమహిళా కమిటీ సభ్యులు జయలక్ష్మి స్వాతి సుజాత శ్రీ వేణి లత వినోద సరిత వీణ రమ భారతి సుజాత తదితర కమిటీ దంపతులు అందరూ పాల్గొన్నారు

## సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కాశ్మీర్ సదస్సులో కోపన్యాసం చేయనున్న కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

**కరీంనగర్ :** శ్రీనగర్లో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కాశ్మీక్ నిర్వహించనున్న పర్యావరణ సదస్సులో ప్రముఖ కాలమిస్ట్, పర్యావరణ హితవరి, విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి కీలకోపన్యాసం చేయనున్నారు. 05 జూన్ 2024న ఉదయం సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కాశ్మీర్ ఆడిటోరియంలో నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సదస్సులో కీలకోపన్యాసం (కీనోట్ అడ్రస్) చేయవలసిందిగా లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డికి యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ ఆచార్య ఎ. రవీంద్రనాథ్ సూచన మేరకు అకడమిక్ అఫేర్స్ కమిటీ డీన్ ఆచార్య షహీద్? రసూల్ ఆహ్వాన పత్రం పంపించారు. "మన ధరిత్రి. మన భవిష్యత్తు" అనే నినాదంతో 'భూ పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరువు నియంత్రణ" అనే సారాంశం కేంద్రంగా పర్యావరణ సదస్సు జరుగనుంది. విశ్రాంత ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, రసాయనశాస్త్ర సహ-ఆచార్యుడు, ఎన్సిసీ కంపెనీ కమాండర్, వివిధ పత్రికల్లో 1400 పైగా సంపాదకీయ వ్యాసాలు రచించిన కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి కాలమిస్టుగా పాఠకులకు పరిచయమే. ఇటీవల పత్రికారంగంలో చేసిన కృషిని గుర్తించిన పొట్టి శ్రీరాములు తెలుగు




कश्मीर केन्द्रीय विश्वविद्यालय
CENTRAL UNIVERSITY OF KASHMIR
(Established by an Act of the Parliament in 2009)
Prof. Shahid Rasool
Dean, Academic Affairs

Lion Capt Dr B Madhusudhan Reddy
Principal (Rtd)
President,
Lead India National Club
Poet, Columnist & Author
Environmentalist, Hyderabad

Subject: Invitation as Keynote Speaker for World Environment Day Celebrations at CUKashmir.

Dear Lion Capt. Dr Reddy Ji,

Greetings from Central University of Kashmir!

On behalf of the Central University of Kashmir, it is my proud privilege and honour to invite you as the Keynote Speaker at our World Environment Day celebrations on 5th June, 2024, at our University Campus, Ganderbal, Kashmir. The event will feature a diverse audience, including environmental professionals, academics, students, scholars and community members.

As you are aware World Environment Day is observed globally to raise awareness about environment. This year's theme: **"Land restoration, desertification and drought resilience"** has assumed greater significance in our country due urban pressures, global warming and the changing climate. Given your extensive experience and profound contributions, we believe that your insights and perspective would be immensely valuable and inspiring to our audience, making you an ideal choice to deliver the keynote address.

We are eagerly waiting for your kind consent to make this World Environment Day celebration a memorable and impactful event.

Please confirm your availability and send us your travel plan to make proper arrangements for your travel and accommodation.

యూనివర్సిటీ కీర్తి పురస్కారం అందుకున్న బుర్ర మధుసూదన్ రెడ్డి వివిధ విద్యాలయాల్లో యువతనుద్దేశించి వందలాది ప్రసంగాలు, వ్యక్తిత్వ వికాస ఉపన్యాసాలు, లయన్స్ ఇంటర్నేషల్ లాంటి వివిధ స్వచ్ఛంద సంస్థల్లో పలు బాధ్యతలు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యకర్తగా పేరు తెచ్చుకుంటూనే అధ్యాపకుడిగా, సామాజిక సేవకుడిగా పలు జాతీయ స్థాయి అవార్డులు కూడా పొందారు. ప్రతిష్టాత్మక శ్రీనగర్లోన్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కాశ్మీర్ ఆహ్వానం పొంది కీలకోపన్యాసం చేయనున్న కెప్టెన్ మధుసూదన్ రెడ్డికి ఆల్ఫోర్స్ అధిపతి డా: వి నరేందర్ రెడ్డి, తుమ్మల రమేశ్ రెడ్డి, మానేరు విధ్యా సంస్థల కడారి అనంతరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, డా రమణాచారి, డా రాజభాస్కర్ రెడ్డి, విశ్రాంత ఎంఆర్ఓ పోరెడ్డి శ్రీహరి రెడ్డి, శాతవాహన లయన్స్ క్లబ్ బాధ్యులు, జిల్లా తెలుగుభాషాసంఘం, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్, లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సంఘాల బాధ్యులు బొమ్మకంటి కిషన్, అనుముల దయాకర్, డా ఎస్ మనోహరాచారి, ఇనుగుర్తి రమేశ్, వి జగదీశ్వరాచారి, మేకల అరవింద్?, ఎం మహేందర్ తదితరులు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్



**మెదక్ జిల్లా చేగుంట**
మెదక్ జిల్లా చేగుంట లో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్. ఈ సందర్భంగా చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలు అందరూ సుఖ సంతోషలతో ఉండాలని శ్రీ ఆంజనేయ స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి,మంచికట్ల రమణ,రాములు,సురేష్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హనుమాన్ జయంతి వేడుకలలో హాలియా మున్సిపాలిటీ చైర్మన్ -ఏడవెల్లి అనుపమా నరేందర్ రెడ్డి



**నహాలియా జూన్ 1**
నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ ఏడవెల్లి అనుపమా నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ రావు ,ట్రెజర్రరీ రేపల వెంకన్న ,మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ , మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్ ,చిట్టిపోలు యాదగిరి , శ్రీను , బచ్చు శ్రీనివాస్,మంచుకొండ శ్రీను , సుధాకర్ రెడ్డి, అర్చకులు ,భక్తులు , పట్టణ ప్రజలు పాల్గొన్నారు..

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిపిఐ కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ శివ దేవాలయంలోప్రత్యేక పూజలో పాల్గొన్న జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఈ సందర్భంగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ జవహర్ నగర్ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ అష్ట ఐశ్వర్యాలు సుఖసంతోషాలతో ఉండాలనిఈ సందర్భంగా తెలియజేశారు. బజరంగ్ దళ్ యూత్ అధ్వరంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని అన్నదాన కార్యక్రమానికి 10 వేల రూపాయలు విరాళంగా కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ కమిటీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ పదేళ్లుగా ధ్యాన ముద్రలోనే ఉన్నారు -మల్యాల సుజిత్ కుమార్



**మానకొండూర్ :** మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ డిసిసి ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్ మాట్లాడుతూ నరేంద్రమోడీ 2014 లో ప్రధాని పదవి చేపట్టినప్పటినుండీ అసలు భారతీయుల గోడు వినకుండా పది సంవత్సరాలు ధ్యాన ముద్రలో ఉన్నట్టుగానే ప్రవర్తించారని ఎద్దేవా చేశారు. నరేంద్రమోడీ ఏ రోజు కూడా సామాన్య భారత ప్రజలను పట్టించుకోలేదు అన్నారు. ప్రజల అవసరాలేంటో వినకుండా పైగా చిత్ర విచిత్ర నిర్ణయాలు తీసుకుంటూ దేశప్రజలందరినీ కష్టపెడుతూ వచ్చారని అన్నారు. దేశంలో నిరుద్యోగం విపరీత స్థాయికి పెరిగింది అన్నారు. ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నా పట్టించుకోలేదు అన్నారు. మహిళలపై, దళితులపై అత్యాచారాలు పెరుగుతున్నా కఠిన నిర్ణయాలు తీసుకోలేదు అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా, సైనిక స్థావరాలపై శత్రు మూకలు దాడులు చేస్తున్నా ధ్యాన ముద్రలో ఉన్నట్టుగానే ప్రవర్తించారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ మృతదేహం లభ్యం



**మేడ్చల్ జిల్లా**
మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదర్శ్ నగర్ లో మినీ డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న నిర్మానుష మైన ప్రాంతంలో గుర్తుతెలియని సుమారు 35 సంవత్సరాల వయసు ఉన్న మహిళ మృతదేహం లభ్యం స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న జవహర్ నగర్ పోలీసులు మహిళది హత్య న లేదా ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.

# ఎక్సైజ్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్





**సూర్యాపేట జిల్లా**
జిల్లాలో నాటుసారా లేకుండా చేయాలి పోలీసు, ఎక్సైజ్ శాఖలు సమిష్టిగా పని చేయాలి. రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా. జిల్లాలో నాటుసారా తయారు చేసే వారిపై నిఘా ఉంచి జిల్లాలో నాటుసారా లేకుండా పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశించారు. ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్ తో కలిసి పోలీసు, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయం నందు సమన్వయ సమావేశం నిర్వహించి సూచనలు చేసారు. నాటుసారా వల్ల చాలా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయి, చాలా కుటుంబాలు చాలా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి అని ఎస్పి అన్నారు. నాటుసారా మూలాలను తొలగించి, పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో నాటుసారా ను పూర్తిగా నిర్మూలించడం కోసం అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సారాయి తయారు చేసే గ్రామాలు, తండాలు, వ్యక్తులను గుర్తించాలి, హాట్ స్పాట్స్ ను గుర్తించాలి అన్నారు. పాత నేరస్తుల పై నిఘా ఉంచి సారాయి తయారీ సామాగ్రి బెల్లం, పట్టిక ఎక్కడ నుండి వస్తుందో గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వారిని పై పిడి యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. గత ఎన్నికల సమయంలో సారాయి, బెల్లం, పట్టిక కేసుల్లో ఉన్న వ్యక్తులను బైండోవర్ చేసి మళ్ళీ ఇలాంటి నేరం చేయకుండా అవగాహన కల్పించాలని తెలిపినారు. జిల్లా వ్యాప్తంగా సంయుక్తంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. గుడుంబా రహిత జిల్లా కోసం అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. జిల్లా సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.
ఈ సమావేశం నందు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్, డి.ఎస్.పి లు రవి, శ్రీధర్ రెడ్డి, డిసిఆర్.బి డిఎస్ పి మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎక్సైజ్ ఇనస్పెక్టర్ లు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు -అరుకల అనిల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**మేడ్చల్ జిల్లా స్టాఫ్**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ నోబుల్ స్కూల్ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాల ధరించిన స్వాములు భక్తులు అనంతరం అరకల అనిల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో ఎంతో నియమనిష్టలతో శ్రీ ఆంజనేయస్వామి మాల ధరించిన స్వాములు కె. రాజు యాదవ్ గురుస్వామి, కె.రామకృష్ణ, అశోక్ గుప్తా,స్థానిక భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ చిహ్నాం జోలికి వెళ్లడం అవసరమా -సిపిఐ నాయుడు సూటి ప్రశ్న



**నేరేడుచర్ల :సూర్యపేట** తెలంగాణ చిహ్నాం జోలికి వెళ్లకపోవడమే మంచిదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో సిపిఐ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతూ
గత పది సంవత్సరాలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, అనేక సమస్యలు అపరిష్కృతంగా తిష్ట వేసుకుని ఉన్నాయని ప్రధానంగా గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల పంపిణీ జరగలేదని, ఇండ్లు ఇళ్ల స్థలాల సమస్య అలాగే ఉన్నదని రైతాంగానికి గిట్టుబాటు ధర లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని నకిలీ విత్తనాలు నకిలీ పురుగుమందులతో రైతాంగం ఎంతగానో నష్టపోయి ఉన్నారని సాగర్ కాల్వ చివరి భూములకు నీరు అందక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని పోడు భూముల రైతులకు పట్టాలిస్తామని గత పదేళ్లుగా నాటి ప్రభుత్వం మాయమాటలు చెప్పిందే తప్ప ఒక్కరికి కూడా పట్టాలు ఇవ్వలేదని దేవాలయ భూముల రైతుల సమస్యలు పరిష్కరించాలని కౌలు భూములు సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి ఒక్క పైసా సహాయము అందడం లేదని వాస్తవ సాగుదారులకు ఉచితంగా విత్తనాలు ఎరువులు అందించాలని, ఇంకా ఇలాంటి ఎన్నో వందల సమస్యలు గ్రామీణ ప్రాంతాల్లో తిష్ట వేసుకుంటే వాటిపై దృష్టి సారించకుండా తెలంగాణ ప్రభుత్వ లోగోను మార్చాలని కేసీఆర్ చేసిన అన్ని పథకాలను తిరగతోడాలనే ఆలోచన మంచిది కాదని, పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో నేడు అధికారంలో ఉన్న జగన్
కూడా చంద్రబాబు పథకాలను పూర్తిగా వ్యతిరేకించడం వల్లనే ఆ రాష్ట్రం రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిందని, జగన్ ను ఆదర్శంగా తీసుకో రాదని ఎందుకంటే జగన్ కు పట్టిన గతే రేపు రేవంత్ కు కూడా పడుతుందని ఆయన జోష్యం చెప్పారు
ఆయన వెంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్ సిపిఐ సీనియర్ నాయకుడు అంబటి బిక్షం మాజీ ఉపసర్పంచి ముంతసైదులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టండి

### -సిఐటి యూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు

**సత్తుపల్లి న్యూస్ జూన్ 01** ఖమ్మం జిల్లా సత్తుపల్లి రూరల్: గంగారంలోని ప్రజాసంఘాల ఆఫీసు నందు శనివారం సిఐటియు మండల కన్వీనర్ ఎలగం కృష్ణ అధ్యక్షతన సిఐటియు 54 వ ఆవిర్భవ దినోత్సవ సభ జరిగింది, ఈ సభలో సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ 1970లో ఏర్పడిన సిఐటియు నేటికీ 54 సంవత్సరాలు నిండాయని, నిరంతరం కార్మిక హక్కుల కోసం, కార్మిక చట్టాలను కాపాడటం కోసం, పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం సాగిస్తుందని, నేడు కార్పొరేట్ శక్తులు వారి ఇష్టానుసారంగా దోపిడికి గురి చేస్తున్న పేద కార్మిక వర్గం కోసం, పేదలను కాపాడటంలో శ్రామిక జీవన సమైక్యతను కాపాడటంలో, ప్రజా పోరాటాలను ఉధృతం చేసి హక్కులు కాపాడే దానిలో సిఐటియు ముందంజలో ఉంటుందని అన్నారు, భవిష్యత్తులో అనేక ఉద్యమాలు నిర్మాణంలో కూడ భాగస్వామ్యమై మునుముందుకు పోతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆశా కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాకాని శ్రీనివాసరావు, కువ్వారపు లక్ష్మణరావు, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నేరేటి ఆనందరావు, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు హసావత్ కృష్ణ, శ్రీకాంత్, ఆదినారాయణ, భాస్కర్, మోహన్ రావు, వెంకటేశ్వరరావు,కర్నాటి శ్రీను, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ రెడ్డికి యోగ జడ్జి సర్టిఫికెట్



**నల్గొండ జిల్లా జూన్ 1** నాలుగవ రాష్ట్ర స్థాయి యోగాసనా జడ్జెస్ ట్రైనింగ్ హైదరాబాద్ లోని దిండిగల్ విశాల్ ప్రకృతి రిసార్ట్స్ లో ఈ నెల ఇరవై ఎనిమిది నుండి ముప్పై ఒకటి వరకు తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వయించారు. ఈ ట్రైనింగ్ లో తెలంగాణ లోని పదేనిమిది జిల్లాల నుండి డెబ్బై ఐదు యోగాసనా ట్రైనీ జడ్జెస్ మరియు రిసోర్సెస్ పర్సన్స్ పాల్గొన్నారు , ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం కి చీఫ్ గెస్ట్ గా గవర్నమెంట్ కాలేజీ అఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ కుంభం రామి రెడ్డి గారు, తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి శ్రీధర్ రావు , జనరల్ సెక్రటరీ నందనం కృపాకర్ , రామ్ రెడ్డి , తోట సతీష్ ,రాయనబోయిన శ్రీను పాల్గొన్నారు , నల్గొండ నుండి జడ్జెస్ ట్రైనింగ్ పొందారు వారిలో కడారి మల్లేష్ , డాక్టర్ యంపల్ల శ్రీనివాస్ రెడ్డి ,వాని ,జోజి ,సైదులు ప్రొఫెసర్ అలువాల రవి అభినందించారు.

## టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర మహాసభల వెబ్ సైట్ ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం జిల్లా:** ఖమ్మం టి యు డబ్ల్యు జె ఐ జేయు రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా రూపొందించిన వెబ్సైట్ను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ రెవిన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈనెల 18 , 19.20 వ తేదీల్లో టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్రము మూడవ మహాసభలు ఖమ్మంలో అట్టహాసంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించగా ఆ వెబ్సైట్ను శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మహాసభల సందర్భంగా వివిధ మాధ్యమాల్లో సభల విజయవంతానికి సంబంధించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జర్నలిస్టు మహాసభల ను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గస్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కొత్తగూడెంలో పెద్ద ఎత్తున ఒక సెమినార్ నిర్వహించడంతోపాటు జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాలపై సెమినార్లు నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాలన్నింటినీ ఎప్పటికప్పుడు వెబ్సైట్లో అప్డేట్ చేస్తారు. ఈ వెబ్సైట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణ, టి యు డబ్ల్యు జె ఐజేయు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంక టేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఖదీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామి నేని మురారిజిల్లా ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు , కనకం సైదులు , , , జిల్లా నాయకులు నల్లజాల వెంకటరావు , భూపాల్ , యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు , చెరుకుపల్లి శ్రీనివాస్జిల్లా నాయకులు ఎస్.కె మొహిద్దిన్, నామ పురుషోత్తం , జనార్ధన చారి, తాళ్లూరి మురళీకృష్ణ, మేడి రమేష్ ,ఆనంద్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొవత్తుల ర్యాలి లో మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, వర్ధన్నపేట ప్రతినిధి : జూన్ 1,**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి అమర జ్యోతి స్థూపం వరకు బీఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న కొవ్వొత్తుల ర్యాలీ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు.

## రాష్ట్రంలో కౌంటింగ్ కేంద్రాల వద్ద నాలుగు అంచెల భద్రత ఉంటుందని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు



**తెలంగాణ: జూన్ 1,**

:కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. స్ట్రాంగ్ రూం నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. జూన్ 4న పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉదయం 8 గంటలకు, ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు 8.30గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. శనివారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువ డనుండగా నియమాలను తెలియజేశారు. ఎన్నికల్లో రాష్ట్రంలో 3.32 కోట్ల మంది అభ్యర్థులు ఓటు హక్కు వినియోగించుకోగా అందుకోసం 35,808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించేందుకు 19 కౌంటింగ్ కేంద్రాలు , 276 టేబుల్స్ ఏర్పాటు చేశామని తెలి పారు. 135 స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా 34 కేంద్రాల్లో కౌంటింగ్ జరగనుంది. మధ్యాహ్నం 3 గంటల లోపు కౌంటింగ్ పూర్తయ్యే అవకా శం ఉందని అన్నారు. కౌటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేశామన్నారు. సర్వీసు ఓటర్ల కోసం కేటాయించిన ఇటిపిబి ఓట్ల లెక్కింపు కూడా..పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రంలోనే నిర్వహించనున్నారు. వీటి కోసం వేరుగా టేబుళ్లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వివి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు కోసం ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేశారు. ఫలితాలను ప్రకటించడం కోసం బోర్డులను అందుబాటులో ఉంచారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతతో పాటు బారికేడింగ్ ఏర్పాటు చేశారు...

# ఆ(మె)కళ్ళు

ఆమె కళ్ళలోకి చూశానలా ఒడ్డు గురించి మర్చిపోయి
ఆదమరిచి ఈదాలనిపించే కడలి వంటి కన్నులు తనవిఅ కళ్ళలోనే
అదిగో ఆ మూలనభగ్గుమంటున్న సూరీడు కూడాపగలబడి నవ్వేంత అల్లరి ఆనందం చూసా
పట్టువిడవని మొండితనమూ చూసా ఆ కళ్ళ లోతుల వరకూ ఈదాను ఏవో కొన్ని పుండు మానని గాయలు కనబడ్డాయివెళ్ళి ఒకసారి తీక్షణంగా చూద్దాం అనుకున్నా
ఆలోపే ఆమె కనురెప్పలు దబదబా కొట్టుకుంటూతెగ చప్పుడు చేసేస్తున్నాయి,
ఆ కాటుకేమో కారిపోడానికి సిద్ధంగా ఉన్న కన్నీళ్లకి
ఆనకట్టలాగా మారిపోయిందితన "భయాల్ని" గేలి చేసినవారు కొందరైతే
"కరుణ" పేరుతో కామాన్ని కక్కిన వారు ఇంకొందరు కాబోలు"తన మనసుని ముసిరిన మరకల్ని","తన భుజాలు మోస్తున్న బాధ్యతల్ని" బయటపెట్టడానికి ఇప్పటికీ భయపడుతూనే ఉంది.ఆ నయనాల్లోనే.ఆర్తనాదాల్లేవ్రక్తపు ధారలు అసలే లేవు కానీ ఏదో యుద్ధం
తొంగి చూసాక అర్థం అయింది..తన మనసు– మెదడు పోట్లాడుకుంటుంటే.. అన్నీ అంగాలు జీవంలేనివై పడున్నాయి.అన్నిటికంటే ముఖ్యంగామునుపెన్నడూ చూడని మెరుపొకటి తన కళ్ళలో చూసా అవి తన "కలలు"సంధ్యా సమయాన అందంగా ముస్తాబైన సూర్యుడ్ని చూసి సంద్రం మురిసిపోయి..ఎక్కడో మన కంటికి దూరంలో..అలలాగ ఎగసి వెళ్లి ముద్దాడే దృశ్యమంత అందంగా ఉన్నాయా...కలలు
ఆ కలలకు ఊపిరిపోసేలా... ఆ పక్కనే ఉన్న తన తెగింపు కనిపించింది నాకు.ఆ క్షణం నుండి తన కళ్ళకంటే లోతైన సముద్రాన్ని నేను చూసిందే లేదు –నిఖిలవైష్ణవి

## పవన్ కళ్యాణ్ గెలవాలని తిరుమల లో పొర్లు దండాలు పెట్టిన అభిమానులు






**పిఠాపురం : జూన్ 1,** : పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేసిన విసయం తెలిసిందే. మరో మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానుంది. దీంతో చంద్రగిరి మండలం రామచంద్రాపురం మండలం బలిజపల్లి చెందిన ఈశ్వర్.. మెగాస్టార్ చిరంజీవికి బిగ్ ఫ్యాన్. మెగా ఫ్యామిలీ బాగుండాలని కోరుకుంటూ గతంలో చాలా సార్లు తిరుమలలో ఇలాగే పొర్లుదండాలు పెట్టి స్వామివారిని దర్శించుకున్నారు. సైకిల్ యాత్ర సైతం చేశారు. తాజాగా పవన్ కల్యాణ్ గెలవాలంటూ కోసం ఈశ్వర్ పొర్లుదండాలు పెడుతూ శ్రీవారి మొట్టు మార్గం నుంచి తిరుమలకు చేరుకున్నారు. ఇవాళ హనుమాన్ జయంతి కావడంతో జాపాలి తీర్థంలోని ఆంజనేయస్వామిని దర్శించుకుని ఏపీలో కూటమి విజయం సాధించాలని కోరుకున్నారు. ఆయన అభిమాని ఒకరు పవన్ కల్యాణ్ గెలవాలని కోరుకుంటూ మోకాళ్లపై తిరుమల మెట్లు ఎక్కారు. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరానికి చెందిన ఓ యువతి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉండ్రాజవరానికి చెందిన పసుపులేటి దుర్గా రామలక్ష్మి రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్.ఎం.పి). స్థానికంగా వైద్యం చేస్తుంటారు. పవన్ అంటే చాలా అభిమానం. ఆయన సినిమాలన్నింటినీ తనివితీరా చూస్తుంటారు.

# భారీ స్థాయిలో పోలీసులకు పట్టుబడిన నకిలీ పత్తి విత్తనాలు

**వరంగల్, వర్ధన్నపేట ప్రతినిధి : జూన్ 1,**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడితో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డిమందును విక్రయిస్తున్న మరో నిందితుడితో కలిపి టాస్క్‌ఫోర్స్, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా కల్సి ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో వున్నారు. ఈ రెండు సంఘటనల్లో పోలీసులు సుమారు పది లక్షల విలువైన 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, రెండు సెల్‌ఫోన్లు, లక్ష పది వేల రూపాయల విలువగల 122 లీటర్ల నిషేధిత గడ్డి మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ గాంధీనగర్, సంగెం మండలం, వరంగల్ జిల్లాకు చెందిన నిందితుడు కోడూరి శ్రీనివాస్‌రావు,తనకు వరసకు మామా ఆయిన సూర్యపేట జిల్లా, తిరుమలగిరి ప్రాంతానికి చెందిన నగామల్లేశ్వర్ రావుతో (ప్రస్తుతం పరారీలో వున్నాడు) కల్సి, అంధ్రప్రదేశ్,కర్నాటక,మహారాష్ట్ర రాష్ట్రాలకు భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ప్రస్తుతం పరారీలో వున్న గుంటూరు జిల్లా పెద్దకూరపాడుకు చెందిన ఏటుకూరి సుబ్బరావు వద్ద ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన కోడూరి శ్రీనివాస్ రావు తమ మామతో కల్సి పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కోనుగోలు చేసారు. నిందితులు కోనుగోలు చేసిన విత్తనాలు గ్లయ్పొసెట్ గడ్డి మందుకు తట్టుకోనే శక్తి కలిగి వుండటంతో పాటు పత్తి దిగుబడి అధికమని, ఎక్కువమార్లు కలుపు తీయాల్సిన అవసరం లేదని, స్థానిక అధీకృత డీలర్ల వద్ద ఈ విత్తనాలు లభ్యం కావని తప్పుడు ప్రచారం చేసి రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విర్రయించేందుకు నిందితుడు శ్రీనివాస్‌రావు తన ఇంటి వద్ద నకిలీ పత్తి విత్తనాలను విక్రయించేందుకుగా పడగా, పోలీసులకు అందిన పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్,సంగెం పోలీసులు సంయుక్తంగా కల్సి దాడి నిర్వహించగా విక్రయాలకు సిద్దంగా వున్న నకిలీ పత్తి విత్తనాలతో పాటు, ప్రభుత్వ నిషేధిత 50 లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకోని నిందితుడు శ్రీనివాస్‌రావు అదుపులోకి తీసుకున్నారు.




మరో సంఘటనలో సంగెం మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మెంతుల రాజేష్ ప్రభుత్వం పూర్తి నిషేధించిన గడ్డి మందుకు ఇంటి వద్ద అక్రమంగా విక్రయిస్తున్నట్లుగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు నిందితుడి ఇంటిలో తనీఖీ చేయగా 72లీటర్ల గడ్డిమందును పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

**నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్**

అన్నదాతను నమ్మించి మోసం నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగు తుందని. ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమా చారం అందింటే తక్షణమే 8712685070 వాట్సప్ నంబర్‌కు సమచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివ రాలు గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ రెండు సంఘటనల్లో నిందితులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన ట్రైనీ ఐ. పి. ఎస్ శుభం నాగ్,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, ఇన్స్‌స్పెక్టర్లు సార్లరాజు, ఎస్.రవికుమార్, ఎస్.ఐలు నిస్సా ర్‌పాషా, శరత్‌కుమార్, సంగెం ఎస్.ఐ నరేష్, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషా, మండల వ్యవసాయ అధికారి యాకయ్య, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఏ.ఎస్.ఐ ఉప్పలయ్య, హెడ్‌కానిస్టేబుళ్ళు అశోక్, శ్రీనాథ్, మాధవరెడ్డి, కానిస్టేబుళ్ళు రాజేష్, భిక్షపతి, సురేష్, సాంబరాజు, నరేష్, కిరణ్, శ్రావణ్, సతీష్, శ్రీనివస్, నాగరాజు వ్యవసాయధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షునివాసంలో , ముఖ్య నాయకుల సుదీర్ఘ సమావేశం



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ : జూన్ 01, :**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు, సిర్పూర్ నియోజకవర్గం ఇంచార్జి గుల్ల పల్లి ఆనంద్ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నివాసంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు..

## మరో నెల రోజులు జైలులోనే కవిత..



**హైదరాబాద్ : జూన్ 1,** :ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితపై ఆరోపణలుమార్చి 15న హైదరాబాద్‌లో అరెస్ట్‌ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీబెయిలు పిటిషన్‌పై తీర్పు రిజర్వ్‌నేటి నుంచి ఈ నెల 29 వరకు కోర్టుకు వేసవి సెలవులు
వచ్చే నెల మొదటి వారంలో బెయిలు పిటిషన్‌పై తీర్పు!

## దొరల పార్టీలో చేరి దళిత ప్రజాప్రతినిధులను అవమానించడం సబబు కాదు

**బహుజన పార్టీ ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎందుకు వదిలేశాడు?**
**కెసిఆర్ దొర చెంతకు ప్రవీణ్ కుమార్ ఎందుకు చేరారు.?**



**వర్ధన్నపేట ప్రతినిధిం జూన్ 1,**
బిఆర్ఎస్ పార్టీ ముసుగులో దళిత నాయకులను అవమానిస్తున్న స్వేరోలు. వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు పై స్వేరో స్టూడెంట్ యూనియన్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య వర్ధన్నపేట మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడుతూ. బహుజన నినాదంతో సభండ వర్గాలను మోసం చేసి దొర కాళ్ళ దగ్గర బంచన్ గిరి చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో పేరుతో బహుజనుల ను,మోసం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పదవిలో ఉన్నప్పుడు చేసిన అవనీతి,బయట పడుతుందనే భయముతో ముందస్తుగా కెసిఆర్ సలహా తోనే,పదవికి రాజీనామా చేసి,తన రాజాకీయ స్వార్థం కోసం బహుజన సమాజాన్ని వాడుకున్నది నిజం కాదా? ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం పడొద్దు.

## జూన్ 5, 6 తేదీలలో ఐసెట్ పరీక్ష నిర్వహణ



**హైదరాబాద్ : జూన్ 01,**
:తెలంగాణ రాష్ట్రంలో ఎంబీఏ , ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ పరీక్ష జూన్ 5, 6 తేదీల్లో జరగనుంది. ఇందుకోసం శుక్రవారం సాయంత్రం అధికారులు హాల్‌టికెట్లను విడుదల చేశారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్, పుట్టిన తేదీ, క్వాలిఫయింగ్ ఎగ్జామినేషన్ హాల్‌టికెట్ నంబర్లను ఎంటర్ చేసి అడ్మిట్ కార్డులు పొంద వచ్చు. జూన్ 28న ఫలితాలు విడుదల కానున్నాయి...

## పి వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**హైదరాబాద్ : జూన్ 1,**
హైదరాబాద్,ఆటోనగర్ 220కేవీ సబ్ స్టే షన్ లో పివై ఫౌండేషన్ చైర్మన్ పడిదల ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ స్టేషన్ లో ఉన్న పిచ్చి చెట్లను తొలగించడం జరిగింది. గడ్డి చెక్కడం జరిగింది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనాలని, సేవ చేసే దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పి వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.. ఇలాంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఆయన పిలుపునిచ్చారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో రాహుల్, ఎమ్ శివశంకర్, జి ఆగ్నేష్, కే సందీప్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## AP Politics: టీడీపీ సంచలన నిర్ణయం.. తెలంగాణలో పోటీకి సై

టీడీపీ అధినేత నారా చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో రానున్న స్థానిక ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయనున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో టీటీడీపీ నాయకులతో చంద్రబాబు సమావేశమైయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఇక నుంచి తెలంగాణ రాజకీయాలకూ సమయం కేటాయిస్తానని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసేందుకు నేతలు సిద్ధం కావాలని టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ నేతలను సూచించారని సమాచారం.

## ఇంటర్నేషన్ స్థాయిలో తన ప్రతిభతో పతకాలు సాధించి రత్నకుమారి దేశానికి, రాష్ట్రానికి పేరు తీసుకురావాలి

### ఎస్పీ బి. రోహిత్ రాజు




**కొత్తగూడెం : జూన్ 1** :జాతీయ స్థాయిలో హర్డిల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన కానిస్టేబుల్ రత్నకుమారిని కొత్తగూడెంలోని ఎస్పీ ఆఫీస్లో ఏర్పాటు చేసిన ప్రోగ్రాంలో ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 మీటర్స్, 400 మీటర్స్ హర్డిల్స్ విభాగాల్లో జాతీయ స్థాయిలో రత్నకుమారి బంగారు పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. కొత్తగూడెంలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్గా పని చేస్తున్న రత్న కుమారి భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటి ముందు సి సి రోడ్డు వేసే బాధ్యత తనదే

### పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**పాలేరు జూన్ 1,** :పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటి ముందు ఎన్ని కోట్లు ఖర్చైనా సీసీ రోడ్డు ఇచ్చే బాధ్యత నాదే అని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణం శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో రెండు నెలల్లో హై టెన్షన్ వైర్లని తొలగిస్తానని తెలిపారు. కొత్త రేషన్ కార్డు కొత్త పెన్షన్ లేదు రాబోయే కొద్ది రోజుల్లో మీ పేదోడి ప్రభుత్వం కార్డుతో పాటు పెన్షన్ కూడా ఇవ్వడం జరుగుద్దని మీకు తెలియజేస్తున్నా అన్నారు. ఆరోగ్య విషయంలో చదువుల విషయంలో ఎంత ఇబ్బంది వచ్చినా ఈ ప్రభుత్వం పెద్దపేట రెండిటికీ ఏసింది అని కూడా మీకు చెప్తున్నా అన్నారు. పేదోళ్లకు ఇళ్ల స్థలం యిచే బాధ్యత నాది అని తెలుపుతన్న అన్నారు. అతి కొద్ది రోజుల్లో పాలేరు నియోజకవర్గా పేద ప్రజల కోసం కార్పొరేట్ హాస్పిటల్ కట్టిస్తా అన్నారు. ఎలక్షన్ కోడ్ అయిపోగానే కబ్జా కి గురైన ప్రతి ప్లాటిని వెలికి తీస్తా అన్నారు. నా వాళ్లు మీ వాళ్ళు అనే తేడా లేకుండా నాకోసం పనిచేసిన నాయకులైన ఎవరిని ఉపేక్షించేది లేదు ప్రతి స్థలాన్ని వెలికి తీసే బాధ్యత నాదన్నారు. పాలేరు నియోజకవర్గం లో ప్రతి ఇంటి ముందు ఎన్ని కోట్లు ఖర్చైనా సీసీ రోడ్డు ఇచ్చే బాధ్యత నాదే అన్నారు. గ్రామాల్లో రోడ్లు వెడల్పు చేయాలంటున్నారు రోడ్డుకి ఇరు ప్రక్కల ఉన్న ప్రజలు సహకరిస్తే ఎంత ఖర్చైనా రోడ్లు వెడల్పు చేస్తానని తెలిపారు.

## ఎయిర్ ఫోర్స్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని రెండు కోట్లు వసూలు చేసి మోసం చేసిన కేతావత్ సంతోష్




**హైదరాబాద్ : జూన్ 1,** :ఎయిర్‌ఫోర్సులో ఉద్యోగాలు అన్నాడు హాల్ టికెట్స్ ఇచ్చాడు.. ప్రవేశ పరీక్ష రాపిచ్చాడు.. కాల్ లెటర్స్ సైతం ఇచ్చాడు.. ఇక ఉద్యోగాలలో జాయిన్ అవటమే తరువాయి అంటూ నమ్మ పలికాడు.

కాల్ లెటర్స్ తీసుకొని ఎయిర్ ఫోర్స్‌కి వెళ్ళగా అక్కడ అన్ని ఫేక్ అని తెలియడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. కొంపల్లికి చెందిన కేతావత్ సంతోష్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇస్తానని సుమారు 50 మంది నిరుద్యోగుల నుండి రూ.2 కోట్ల వరకు తీసుకొని నిరుద్యోగులకు ఫేక్ హాల్ టికెట్లు, సర్టిఫికెట్లు ఇచ్చి వారికి మాయమాటలు చెప్పి పరారయ్యాడు. నిందితుడు మొదటి నుంచి హాల్ టికెట్ మొదలుకొని ప్రవేశ పరీక్ష అపాయింట్‌మెంట్ లెటర్ అన్నింటిని ఫేక్ క్రియేట్ చేసినట్లు తెలిసింది. బాధితులు పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఆదివారం అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు




**అరుణాచల ప్రదేశ్: జూన్ 1,:** అరుణాచల ప్రదేశ్ సిక్కిం ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడనున్నాయి. ఉదయం 6 గంటల నుంచి ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కానుంది.ఓట్ల లెక్కింపు నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. పారామిలటరీ బలగాలు, రాష్ట్ర పోలీసులు, సివిల్ పోలీసుల భద్రత నడుమ కౌంటింగ్ జరగనుంది.

అరుణాచల్ ప్రదేశ్ లో.. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 60 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 10అసెంబ్లీ స్థానాల్లో ఏకగ్రీవంగా బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మిగిలిన 50 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 19న పోలింగ్ జరిగింది. 50 స్థానాలకు 133 మంది అభ్యర్థులు పోటీ చేశారు. 66శాతం పోలింగ్ నమోదైంది. ఇదిలాఉంటే.. ఓట్ల లెక్కింపుకోసం 24 కౌంటింగ్ కేంద్రాలను, 2వేల మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతుంది. రేపు వెల్లడయ్యే ఫలితాలను బట్టి బీజేపీ ప్రభుత్వమే కొనసాగుతుందా.. ప్రభుత్వం మారుతుందా అనేది స్పష్టత రానుంది. ఇక.. అరుణాచల్ ప్రదేశ్ లోని రెండు లోక్ సభ స్థానాలకు జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## భారత్‌కు చేరిన లక్ష కిలోల బంగారం



బ్రిటన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లో మన దేశానికి చెందిన బంగారం నిల్వల్లో వంద టన్నుల బంగారాన్ని ప్రత్యేక విమానాల్లో లండన్ నుంచి ఇండియాకు తీసుకొచ్చిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

## బిజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ : జూన్ 1,** :తెలంగాణ చిహ్నంలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నాం.. అభ్యంతరం లేదు%'% చిహ్నంలో చార్మినార్ ను తొలగించే దమ్ము, ధైర్యం మీకుందా ?అని ప్రశ్నించారు. ముస్లింల పాలకుల చిహ్నాలు.. ఆనవాళ్లు చాలా ఉన్నాయి%'% బీజేపీ అధికారంలోకి వచ్చాక వాటన్నింటినీ తొలగిస్తామని హెచ్చరించారు. చార్మినార్ ను లోగో నుంచి తొలగించాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నాం%'% కాకతీయ తోరణం లోగో నుంచి తీసివేయాలని అనుకోవడం శోచనీయం అన్నారు. కాకతీయ తోరణం తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో ఉండాల్సిందేనన్నారు.ఎదులాపురం పేరును అదిలాబాద్ గా రాజరికం పేరు పెట్టారు%'% సికింద్రాబాద్ ను లష్కర్ గా, మహబూబ్ నగర్ ను పాలమూరు గా, నిజామాబాద్ ను ఇందూరుగా ఎందుకు మార్చడం లేదు ?సాంస్కృతిక పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.

తెలంగాణ కొత్త సచివాలయంలో 34 గుమ్మటాలు ఒవైసీ ఆనందం కోసం నిర్మించారు.. వాటిని ఎందుకు తొలగించడం లేదు ? రాజరికం అనవాళ్ళు మీకు కనిపించడం లేదా ? తెలంగాణ ఉద్యమ కారులకు 25 వేల రూపాయలు ఎప్పుడు ఇస్తారు ? అని నిలదీశారు. బలిదేవతకు రేవంత్ రెడ్డి భక్తుడిగా మారాడు%'% బీజేపీ మద్దతుతోనే తెలంగాణ ఏర్పాటు జరిగిందని వెల్లడించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి బీజేపీ నేతలను పిలిస్తే బాగుండేదన్నారు.

## పదేండ్లలో తొలిసారి ఇలా..




**తెలంగాణ : జూన్ 1,:**
గత ప్రభుత్వం 2014 నుంచి 2023 దాకా పదేండ్లలో ఒక్కసారి కూడా ఉద్యమకారులను ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానించలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనాలని ఉద్యమకారులందరికీ ఆహ్వానం పంపుతున్నది. ఆవిర్భావ వేడుకల్లో ఆదివారం ఉదయం పరేడ్ గ్రౌండ్లో పోలీసుల కవాతు ఉంటుంది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్రెడ్డి, సోనియా గాంధీ మాట్లాడతారు. సాయంత్రం ట్యాంక్బండ్పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్నివాల్, లేజర్ షో లాంటి కార్యక్రమాలతో పాటు ఫుడ్, గేమింగ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు సీఎం రేవంత్, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు.

# జయ జయహే తెలంగాణ తల్లి!

**(02 జూన్ 'తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల' సందర్భంగా)**

తెలంగాణ ప్రాంతం శాతవాహన, కాకతీయ, చాళుక్య, మొఘల్, కుతుబ్ షాహీ, అసఫ్ జారీల రాజవంశాలు పాలించాయని చరిత్ర చెబుతున్నది. 250 బిసిఈ - 200 సిఈ కాలంలో శాతవాహనులు కృష్ణ గోదావరి నదుల మధ్య ఉన్న ఈ ప్రాంతాన్ని ఏలడం జరిగింది. 950 సిఈ - 1323 సిఈ వరకు కాకతీయ రాజుల ఏలుబడిలో ఈ ప్రాంతం ఉండేది. 1323లో అల్లావుద్దీన్ ఖిల్జీ సైన్యం కాకతీయుల ప్రధాన కేంద్రమైన వరంగల్ కోటపై దాడి చేసి, కాకతీయులను ఓడించి, 1687 వరకు ఢిల్లీ సుల్తాన్‌ల ఏలుబడి సాగింది. 1712లో ఖుమారుద్దీన్ ఖాన్ దక్కన్ వైస్‌రాయ్‌గా నియమింపబడి, 'నిజామ్-ఉల్-ముల్క్' టైటిల్‌తో ముబారిజ్ ఖాన్‌ను ఓడించి దక్కన్ సభను ఏలడం ప్రారంభించారు. 1724 - 1948 వరకు అసఫ్ జాహీ రాజవంశస్థుల ఏలుబడులో పాలన జరిగింది.

**తెలంగాణ విమోచనం:** 1769లో అసఫ్ జాహీ నిజామ్ వంశస్థులు హైదరాబాద్ కేంద్రంగా ఈ ప్రాంతాన్ని ఏలడం ప్రారంభించారు. 1799లో బ్రిటీష్ ప్రభుత్వంతో కలిసి పని చేయడంతో హైదరాబాద్? స్టేట్ విదేశాంగ, రక్షణ రంగాల్లో నిజామ్ అసఫ్ జాహీ-4 పట్టును కోల్పోయి, బ్రిటీష్ ఇండియాలో "ప్రిన్స్‌లీ స్టేట్"గా మారింది. 1947లో భారత స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవ తీసుకొని చివరి నిజామ్ ఒస్మాన్ అలీ ఖాన్‌తో మాట్లాడి ఇండియన్ యూనియన్‌లో చేరమని కోరగా పలు మార్లు తిరస్కరించారు. 17 సెప్టెంబర్ 1948న ఇండియన్ ఆర్మీ దాడితో ఒస్మాన్ అలీ లొంగిపోయి, నిజామ్ పాలన అంతమై హైదరాబాద్? రాష్ట్రం భారత్‌లో భాగమై, ఆ రోజు నుంచి ప్రతి ఏటా 'తెలంగాణ విమోచన లేదా విముక్తి దినం'గా పాటించుట జరుగుతున్నది.

**ఉమ్మడి రాష్ట్రంలో భంగపడ్డ తెలంగాణ:**
1953లో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్ విభజన జరుగగా 01 నవంబర్ 1956న తెలుగు ప్రాంతాలు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలు కలిసిపోయి ఆంధ్రప్రదేశ్‌గా ఆవిర్భవించడం జరిగింది. నాటి నుంచి ప్రారంభమైన ఆంధ్ర పాలకుల వివక్షాయుత నిర్ణయాలతో తెలంగాణ ప్రాంత అభివృద్ధి మందగంచడమే కాకుండా నిధులు, నియామకాలు, నీళ్లు ఆంధ్ర ప్రాంతానికి వరదలా పారడంతో తెలంగాణ నేలలన్నీ బీడు భూములుగా, పేదలు నిరుపేదలుగా రూపాంతరం చెందడం జరిగింది. ఈ నేపథ్యంతో గత ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం గళమెత్తిన, ఆంధ్ర పాలకులు అలక్ష్యం చేస్తూ అణిచి వేయడం జరుగుతూనే ఉండేది. మలి దశ ఉద్యమ వేడి తీవ్రత ఢిల్లీకి తాకడం, నాటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సమ్మతించడం వెంట వెంటనే జరిగి పోయాయి.

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం:** నాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 01 జూలై 2013న తీసుకున్న తీర్మానం ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించి, ఫిబ్రవరి 2014లో పార్లమెంట్‌లో రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రవేశ పెట్టడం జరిగింది. పలు దశాబ్దాల తెలంగాణ పౌర సమాజ పోరులో వందల, వేల ప్రాణాలు గాల్లో కలిశాయి. పార్లమెంట్ ఉభయ సభల్లో 'ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం-2014' ద్వారా 02 జూన్ 2014న అధికారికంగా భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.

**33 జిల్లాల తెలంగాణ:** తెలంగాణ ప్రజలు నీళ్ళు, నిధులు, నియామకాల్లో వివక్షను వ్యతిరేకిస్తూ తీవ్ర పోరాట పటిమ చూపుతూ, ప్రజా సంఘాలు, తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమాల కారణంగా, నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అంగీకరించి 10 జిల్లాలతో కూడిన నూతన రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఏప్రిల్ 2014లో జరిగిన ఎన్నికల్లో 63 (119 సీట్లలో) సీట్లు గెలిచిన నాటి టిఆర్‌యస్ అధ్యక్షులు కె. చంద్రశేఖర్ రావు ప్రథమ ముఖ్యమంత్రిగా తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, 2019లో కూడా తిరిగి ఎన్నికై తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిడిపించే ముమ్మర ప్రయత్నాలను గత పదేళ్లుగా చేస్తున్నారు. రాష్ట్ర వృక్షంగా జమ్మి చెట్టు, రాష్ట్ర పుష్పంగా తంగేడ పువ్వు, రాష్ట్ర జంతువుగా జింక, రాష్ట్ర పక్షిగా పాలపిట్టలను మన సంస్కృతిలో భాగంగా గుర్తించడం జరిగింది. "జయ జయహే తెలంగాణ"ను రాష్ట్ర గీతం, రాష్ట్ర నృత్యంగా "పేరిణి"ని నిర్ణయించడంలో కేసిఆర్ విఫలం కావడం కొంత విమర్శకు దారి తీసింది.

**2023 అసెంబ్లీ ఎన్నికలు - రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు:**
తెలంగాణ అసెంబ్లీకి 30 నవంబర్ 2023న నిర్వహించిన ఎన్నికల్లో 65 సీట్లు కాంగ్రెస్‌కు (39.40 శాతం ఓట్లు), 39 సీట్లు బిఆర్ఎస్‌కు(37.35 శాతం ఓట్లు), 08 సీట్లు భాజపాకు(13.90 శాతం ఓట్లు), 07 సీట్లు ఎంఐఎంకు(2.22 శాతం ఓట్లు) దక్కడంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 ప్రధాన హామీలను 100 రోజుల్లో అమలు పరచడానికి బలహీనంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతిబంధకంగా ఉన్నట్లు తోస్తుంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ 500/-లకే గ్యాస్ అందించడం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు పథకాలు అమలు అవుతున్నది. రెండు లక్షల వరకు రైతు రుణాల మాఫీ, రైతులకు ఎకరానికి రూ 15,000/- నగదు సహాయం, భూమిలేని పేదలకు రూ 12,000/- అందించడం గృహ నిర్మాణానికి రూ 5 లక్షల ఆర్థిక సహాయం, వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల లాంటి పలు హామీలను వెంటనే అమలు పరచడానికి నిధుల కొరత అడ్డంకి కావచ్చు. పాలనకు తోడుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న అతి స్వాతంత్ర్యం కూడా రేవంత్ రెడ్డికి దినదిన గండంగా మారవచ్చని విశ్లేషిస్తున్నారు.

**పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై విమర్శలు:** మేడిగడ్డ డ్యామ్ నిర్మాణంలో వచ్చిన పదుళ్లు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నతాధికారుల నేతృత్వంలో 1200ల వ్యక్తుల ఫోన్ల వరకు విచ్చలవిడిగా జరిరిన టాపింగ్ వ్యవహారం, వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవినీతి జరిగిందనే ఆరోపణలతో కెసిఆర్‌ను ఆత్మరక్షణలో పడేలా చేశాయి. గత దశాబ్దకాలంలో కెసిఆర్ నేతృత్వంలో జరిగిన కుటుంబ పాలన, మంత్రులకు సహితం స్వతంత్రత కొరవడడం, ప్రగతి భవన్ ప్రాంగణం గడీలను తలపించడం, సిఎం ప్రజలకు/ప్రభుత్వాధికారులకు అందుబాటులో లేక పోవడం, ప్రభుత్వ ఖజానాను ఊడ్చి వేయడం, అతిగా సంక్షేమ పథకాలను ప్రాధాన్యం ఇవ్వడం లాంటి ఆరోపణలతో బిఆర్ఎస్ ఓటమిని చవిచూసిందని అర్థం అవుతున్నది.

**రైస్ బౌల్ ఆఫ్ సౌత్ ఇండియా:** తెలంగాణ భూభాగం ఎత్తున ఉన్నందున సహజ నీటి ప్రవాహంతో జలాలు వ్యవసాయానికి అందుబాటులో ఉండేవి కావు. దీనిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వర ఎత్తిపోతల పథకం లాంటి కొన్ని తాగు - సాగు పథకాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కోటి ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు ఇంటింటికీ తాగు నీరు ఇవ్వడానికి భగీరథ ప్రయత్నాలు వడివడిగా జరిగాయి. ఆంధ్ర పాలకుల కాలంలో నెర్రెలు బారిన బీళ్లు నేడు జల ప్రవాహాలతో పచ్చటి తివాచీలు పరిచినట్లు, అత్యధిక ఆహారధాన్యాలను ఉత్పత్తి చేస్తూ, 'రైస్ బౌల్ ఆఫ్ సౌత్ ఇండియా'గా రూపాంతరం చెందడం తెలంగాణ ప్రజలకు గర్వకారణంగా ఉన్నది. ఉత్తర దక్షిణ భారతానికి వారధిగా తెలంగాణలో విభిన్న సంస్కృతులు గల ప్రజలు సుఖశాంతులతో నిత్య నూతనంగా శోభిల్లుచున్నది. తెలుగు ప్రధాన భాషగా మాట్లాడే తెలంగాణలో హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ భాషలు మాట్లాడే ప్రజలు కూడా ఉన్నారు.

తెలంగాణలో 40 శాతం పట్టణ జనాభా ఉండగా, 60 శాతం గ్రామీణ వ్యవసాయ ఆధారిత జీవనోపాధితో తెలంగాణ ప్రగతి పథంలో పరుగిడుతోంది.

## కోదాడలో నకిలీ సర్టిఫికెట్లతో ఆస్పత్రి నడిపిస్తున్న డాక్టర్ అరెస్ట్




**కోదాడ : జూన్ 1, :**
నకిలీ సర్టిఫికెట్ తో ఆస్పత్రి నడిపిస్తున్న డాక్టర్ను కోదాడ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణ సీఐ రాము వివరాల ప్రకారం.. హైదరాబాద్ కు చెందిన వన్న యశ్వంత్ కుమార్ ఉక్రెయిన్ లో ఎంబీబీఎస్ చదివాడు.అయితే, దేశంలో ప్రాక్టీస్ చేసేందుకు ఎంసీఐ నిర్వహించే పరీక్ష పాస్ కాలేకపోయాడు. ఎలాగైనా ఆస్పత్రి పెట్టి వైద్యం చేయాలని యశ్వంత్కుమార్ నిర్ణయించుకున్నాడు. తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ పేరిట ఆయన నకిలీ సర్టిఫికెట్ తయారు చేశారు. అనంతరం కోదాడలో శ్రీహృదయ హాస్పిటల్ పెట్టి ప్రాక్టీస్ చేస్తున్నాడు. హాస్పిటల్ రిజిస్ట్రేషన్ కోసం డీఎంహెచ్ వోకు దరఖాస్తు చేసుకున్నాడు. తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ వెబ్ సైట్ లో తనిఖీ చేయగా, అది నకిలీ సర్టిఫికెట్ అని తేలింది. ఎంసీఐలో రిజిస్టేషన్ నంబర్ కర్నాటకలోని కోలార్ లో ఎంబీబీఎస్ చదివిన డాక్టర్ జి.యశ్వంత్ కుమార్ గా తెలిసింది. దీనితో మే 2న శ్రీహృదయ హాస్పిటల్ ను డీఎంహెచ్ వో సీజ్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన కోదాడ పట్టణ పోలీసులు యశ్వంత్ కుమార్ ఫోర్జరీ, చీటింగ్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com